ప్రజల్లో ధైర్యం నింపాలి

● కేంద్ర సాయుధ బలగాల అధికారులతో ఎస్పీ సుమిత్ సునీల్ సమీక్ష


సాయుధ బలగాల అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, ఏఎస్పీ

ఒంగోలు సబర్బన్: ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశించారు. కేంద్ర సాయుధ బలగాల అధికారులతో గురువారం తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు సజావుగా, సాఫీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ దళాలు సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, తమిళనాడు ఆర్మ్‌డ్ రిజర్వు పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల గురించి పోలీస్‌స్టేషన్, చెక్‌పోస్టులు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల వివరాలు, జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఇతర విషయాల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అనుసరిస్తూ సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ధైర్యాన్ని నింపాలన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, ఏరియా డామినేషన్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయంగా ఉంటూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలకు తావులేకుండా చూడాలన్నారు. ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పహారా కాయాలన్నారు. ఎన్నికల సామగ్రి పోలింగ్ కేంద్రాలకు రవాణా చేసే సమయంలోనూ పోలింగ్ ప్రక్రియ ముగిశాక ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌లలోకి చేర్చి భద్రపరిచే సమయంలోనూ ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద, స్ట్రాంగ్ రూముల వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండాలని, అలా లేకుంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. సమీక్షలో ఏఎస్పీ(అడ్మిన్)కే.నాగేశ్వర రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, కేంద్ర సాయుధ బలగాల అధికారులు కూడా పాల్గొన్నారు.

కనిగిరిలో 18 నామినేషన్లు దాఖలు

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో చివరి రోజు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర్య అభ్యర్థులు మొత్తం 17 మంది, 18 నామినేషన్ సెట్లను దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు.

నామినేషన్లు దాఖలు చేసిన వారి వివరాలు..

దద్దాల నారాయణ యాదవ్(వైఎస్సార్ సీపీ), దద్దాల మంజు భార్గవి(వైఎస్సార్ సీపీ), ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి(టీడీపీ), యర్రంరెడ్డి విజయలక్ష్మి(టీడీపీ), పాలంరెడ్డి రామకృష్ణారెడ్డి(టీడీపీ), దేవరపల్లి సుబ్బారెడ్డి(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), దమ్ము చిన వెంకటేశ్వర్లు(లిబరేషన్ కాంగ్రెస్), ఎస్‌కే అల్లా బకాష్ (ఇండియన్ ముస్లిం లీగ్), పందిటి అల్లూరయ్య (పిరమిడ్ పార్టీ), మహేష్ బాబు చిన్నంగిరి (జాతీయ జనసేనా పార్టీ), నవీకుమార్ మాచర్ల (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), చీయాద్రి బ్రహ్మయ్య(జై భీం భారత్ పార్టీ), తాతపుడి ప్రభుదాస్ (బహుజన సమాజ్‌పార్టీ), నజీర్ బాషా (సమాజ్ వాది) స్వతంత్ర్య అభ్యర్థులుగా బొగ్గి నేని చెన్న కేశవులు, తాతపుడి శ్యామ్యుల్ వెల్‌ఫ్రెడ్, మస్తాన్‌వలి, ఎస్‌కే సుభాని, డి.రాజారావు, సానికొమ్ము ఆంజనేయులు, ముక్కు రామిరెడ్డి, ముప్పలపాటి షంషీర్ బాష, కె. బాలనారాయణ, కత్తుల లక్ష్మీ నారాయణరెడ్డి, మేలం వెంకట నారాయణ, జి.శ్రీనివాసులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

టీడీపీ అభ్యర్థి నామినేషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగి

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు నవోదయ విద్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న బి. అనంతరెడ్డి గురువారం మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నామినేషన్‌లో పార్టీ టోపీ ధరించి హాజరుకావడం చర్చనీయాంశమైంది. ఒక కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తూ పార్టీ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొనడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిక్సర్ విజయానికి
అవకాశం ఇవ్వండి


6వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో బాలినేని శ్రీనివాసరెడ్డి


టీడీపీ నాయకుడు షేక్ సుభానిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని

● ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: మరొక్క సారి గెలిపించి సిక్సర్ విజయానికి అవకాశం ఇస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలోని 23, 24, 25 డివిజన్లలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని కొనియాడారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. గత ఐదేళ్లలో ఒంగోలును ఎంతో అభివృద్ధి చేశానన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా 25 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా 4 వేల మందికి ఇళ్ల పట్టాలిచ్చేందుకు అవకాశం ఉందని, ఎన్నికల తర్వాత తప్పక ఇస్తామని హామీ ఇచ్చారు. గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి వందల కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జగనన్న పేదల పాలిటి పెన్నిధిగా ఎన్నికలలో ఒక్కడే పోరాడుతుంటే ప్రతిపక్షాలు పొత్తులతో పోటీ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలు అలివిమాలిన హామీలు ఇస్తున్నారని, వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. తొలుత రంగారాయుడు చెరువు దగ్గర నుంచి ప్రారంభమైన ర్యాలీ పోలేరమ్మ గుడి మీదుగా బండ్లమిట్ట సెంటర్, అద్దంకి బస్టాండ్ మీదుగా కోటవీధి గుండా సాగింది. పార్టీ నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి అడుగడుగునా పూలవర్షం కురిపించారు. కార్యక్రమంలో నగరపార్టీ అధ్యక్షుడు కఠారి శంకర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, గొర్రెపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బేతంశెట్టి శైలజ, షేక్ ఇంతజార్, ఏఎంసీ చైర్మన్ కఠారి రామచంద్రరావు, డివిజన్ అధ్యక్షుడు పట్నం మధుసూదన్, తుళ్లి కవిశివ, గంట అంజి, తిరుపతి, చలం, డివిజన్ ఇన్‌చార్జి దాసరి నారాయణ, డివిజన్ ఇన్‌చార్జి బాలిశెట్టి నాగేశ్వర రావు, తిపురం మల్లి, 24వ డివిజన్ అధ్యక్షుడు తోట సత్యం, జిల్లా అధికార ప్రతినిధి కావటి రవికుమార్, 23వ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేదారి లలిత, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి, బడుగు ఇందిర, బొట్ల సుబ్బారావు, బాకా బ్రదర్స్ శివారెడ్డి, రమేష్‌రెడ్డి, షేక ఆరిఫ్, జుబేర్, అన్వర్, ఆసిఫ్, కలాం తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిక..

23వ డివిజన్‌లో బాలినేని ప్రచారం సందర్భంగా 3వ డివిజన్ బలరాం కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు షేక్ సుభానితో పాటు 10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి బాలినేని పార్టీలోకి ఆహ్వానించారు.

గరుత్మంతుడి సాక్షిగా..
రఘునాయకస్వామి కల్యాణం..

● కల్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం
● స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి మేరుగు


ప్రత్యేక అలంకరణలో రఘునాయక స్వామి

నాగులుప్పలపాడు: భక్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నారాయణుడి ఆశీస్సులు మోసుకొచ్చి స్వామిపై ప్రదక్షిణలు చేసిన గరుత్మంతుడి రాకతో రఘునాయక స్వామి కల్యాణం కనులపండువగా సాగింది. మండలంలోని చదలవాడ రఘునాయక స్వామి వార్షిక వేడుకల్లో భాగంగా గురువారం కల్యాణోత్సవాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. స్వామి కళ్యాణ ఘట్టంలో అత్యంత ముఖ్యమైందిగా భావించే గరుడ పక్షి రాకకోసం ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఎదురుచూశారు. నారాయణ నామ స్మరణతో కళ్యాణ ఘట్టం మార్మోగుతున్న సమయంలో భక్తుల నమ్మకం నిజం చేసేలా ఉదయం 11.30 గంటలకు గరుడ పక్షులు కల్యాణ మండపంపై మూడు ప్రదక్షిణలు చేయడంతో రఘునాయక స్వామి కల్యాణ ఘట్టాన్ని పండితులు పూర్తి చేశారు. కల్యాణ వేడుకకు స్వామికి ఆనవాయితీగా అందించే పట్టు వస్త్రాలను పెనుబోతు కుటుంబం వారి తరుపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన స్వామి రథోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజల్లో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, మండల పార్టీ కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, చదలవాడ గ్రామ సర్పంచ్ దాసరి వరప్రసాద్, పోలినేని కోటేశ్వరరావు, తోకల శ్రీను, అశోక్, రాంబాబు, పాద పవన్ తదితరులు ఉన్నారు.


కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


ఆకాశంలో విహరిస్తున్న గరుడపక్షి (ఇన్‌సెట్‌లో)


గరుడపక్షిని వీక్షిస్తున్న భక్తులు

కిక్కుకు సై.. ఓటుకు నై!

● టీడీపీ అభ్యర్థి నామినేషన్‌లో విచ్చలవిడిగా మద్యం పంపిణీ
● బార్ల వద్ద క్యూకట్టిన అద్దె జనం
● కార్యక్రమం మధ్యలోనే జారుకున్న వైనం


మద్యం దుకాణాల్లో కొనుగోలు చేస్తున్న తెలుగు తమ్ముళ్లు


నామినేషన్ కార్యక్రమానికి వచ్చి లిక్కర్ తాగుతున్న టీడీపీ కార్యకర్తలు

మార్కాపురంటౌన్/మార్కాపురం రూరల్: మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి నామినేషన్ లో తెలంగాణ మద్యం ఏరులై పారింది. ఈనెల 22న మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు నామినేషన్ ర్యాలీ సూపర్ సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. దీంతో దిగులు చెందిన కందుల నారాయణ రెడ్డి.. నామినేషన్‌కు వస్తే మహిళలకు 300 డబ్బులు, బిరియానీ ప్యాకెట్లు, పురుషులకైతే అదనంగా లిక్కర్ బాటిల్స్ ఇవ్వడంతో వారంతా మార్కాపురం చేరుకున్నారు. అయితే ర్యాలీ ప్రారంభం అయిన తర్వాత మధ్యలోనే అద్దెకు తెచ్చుకున్న కార్యకర్తలు మహిళలు, పురుషులు ఇంటిబాట పట్టారు. పట్టణంలోని పలుచోట్ల రహస్యంగా లిక్కర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్నారనే సమాచారాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెప్పినా వారు ఆ పార్టీ ముఖ్యనేతలకు సమాచారం అందించి తనిఖీలను మమ అనిపించారు. ఇక బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిగాయి. టీడీపీ కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమం కన్నా మందు బాటిళ్లు తెచ్చుకోవడానికే అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో నాయకులు తలలు పట్టుకున్నారు. ర్యాలీ ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడంతో ఆ పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పాత బస్టాండు వద్దకు వచ్చే సరికి జనాలు సంఖ్య పలుచగా ఉండటంతో టీడీపీ నేతలు ఆందోళన చెందారు. ఇదే సమయంలో మందెక్కువైన తెలుగు తమ్ముళ్లు కంభం సెంటరులో క్రేన్ ఏర్పాటు చేసి కందుల నారాయణరెడ్డి కోసం వేయాల్సిన దండలను పీకేశారు. ఆ పార్టీ నాయకులు ఈ సంఘటనకు నివ్వెరపోయారు. మొత్తం మీద అద్దె కార్యకర్తల వ్యవహారం బెడిసికొట్టడంతో నాయకుల్లో నిరాశ, నిస్పృహలు అలముకున్నాయి.

టీడీపీ అభ్యర్థి నామినేషన్‌లో వీఆర్‌ఏ


నామినేషన్‌కు వెళుతున్న వీఆర్‌ఏ ప్రసాద్ (టిక్ పెట్టిన వ్యక్తి)

పొదిలి: తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కందుల నారాయణ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని జువ్వలేరు గ్రామం నుంచి కొంత మంది వెళ్లారు. అయితే వారిలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ప్రసాద్ కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రసాద్ పాల్గొనడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సదరు వీఆర్‌ఏపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నవరత్నాలతో సంక్షేమ కాంతులు


పీరాపురంలో సంక్షేమ కరపత్రం పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

జరుగుమల్లి: నవరత్నాలతో నిరు పేదల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వెలుగులు నింపారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండల పరిధిలోని పీరాపురం, పచ్చవ, కామేపల్లి అగ్రహారం, చతుకుపాడులోని తూర్పు ఎస్సీ కాలనీ, జనార్దనపురం, రెడ్డిపాలెంలోని బీసీ కాలనీ, అగ్రహారం కాలనీలు, నర్శింగోలు గ్రామాల్లో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో భాగంగా మంత్రి సురేష్ సుడిగాలి పర్యటన చేశారు. కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామేపల్లిలోని చింతల ఆదినారాయణ నివాసంలో నాయకులతో మాటామంతీ మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ప్రజలు మంత్రి సురేష్‌కు అఖండ స్వాగతం పలికి, మంత్రి సురేష్‌పై పూల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ ఇంటికే చేరుతున్నాయన్నారు. జగనన్నతోనే ప్రతి పేదవాడికీ న్యాయం జరుగుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి ముఖ్యంత్రి జగన్ మోహన రెడ్డి అని తెలిపారు. చిన్న చిన్న విభేదాలు పక్కన పెట్టి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మోజారీటితో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం పచ్చవ ఎస్సీ కాలనీలో షుగరు వ్యాధితో రెండు కాళ్ళు పోగొట్టుకొని మంచానికే పరిమితమైన కొండా బత్తిన చెన్నయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్ మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, కొత్తపాలెం సర్పంచి బొట్లగుంట మాల్యాద్రి, పచ్చవ సర్పంచ్ కొండాబత్తిన కృష్ణయ్య, నర్శింగోలు సర్పంచి ఏజెర్ల ఇక్కయ్య, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, చాగంటి కొండయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిన నేతలు


పామూరు నుంచి తరలుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఉప్పలపాడు నుంచి కనిగిరి పార్టీ శ్రేణులు


హనుమంతునిపాడు నుంచి తరలివెళుతున్న నేతలు

పామూరు: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థిగా దద్దాల నారాయణ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. స్థానిక పార్టీ కార్యాలయంవద్ద ర్యాలీకి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డిలు జెండాఊపి ర్యాలీగా కనిగిరి తరలివెళ్లారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్. చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, పోలినేని శ్రీనివాసులు, చల్లా సుబ్బారావు, షేక్.షంషూర్, కె.రవికుమార్‌రెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, సూరిపోగు మాల్యాద్రి, కేతు రమేష్‌రెడ్డి, మీరావళి, షేక్. అబ్దుల్, యాటా రాఘవేంద్ర, ఎంఏటీ నాయబ, యం.రామసుబ్బారెడ్డి, రంగారెడ్డి, జి.కొండారెడ్డి పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అన్ని గ్రామాల నుంచి నామినేషన్‌కు భారీగా తరలివెళ్లారు. కనిగిరి తరలివెళ్లిన వాహనాలకు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డిలు జెండాఊపి ర్యాలీగా తరలివెళ్లారు. నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ముత్యాల భరతీనారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, టీయూసీ అధ్యక్షుడు మేకల బాలు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాధాకృష్ణమూర్తి, సిద్దు వెంకట రెడ్డి, బొట్లా చిరంజీవి, యం.అటేలయ్య తదితరులు తరలివెళ్లారు.

హనుమంతునిపాడు: కనిగిరిలో జరిగిన దద్దాల నారాయణ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, సూరిశెట్టి నారాయణస్వామి, గృహసారథులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్‌లు గాలం రామిక్రిష్టారెడ్డి, బీసీ ఎస్సీ సంఘాల నాయకులు కస్తా బాలాజీ, మైనార్టీ సంఘ అధ్యక్షుడు షేక్ మౌలాలి తదితరులు తరలివెళ్లారు.

వెలిగండ్ల: మండలంలోని అన్ని గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, నాయకులు వై నాగూర్‌యాదవ్, టి.దేవ, యెలికె రమణయ్య, యెలికె నారాయణ, కటికల వెంకటరత్నం, టి.సురేష్ బాబు, టి.నవకుమార్, మారం వెంకటేశ్వరరెడ్డి, రాము, మేడం మోహన్‌రెడ్డి, కె.వెంకట్రామయ్య, గౌనా జేమ్సు, తమ్మినేని శివరామయ్య, సైకం ఏడుకొండలు, రామన భాస్కర్‌రెడ్డి, మేడం ఆదిరెడ్డి, బాలయ్య, మల్లెబోయిన తిరపతయ్య, గంజి రవీంద్ర, పాణ్యం మురళి తదితరులు పాల్గొన్నారు.

కొండపి అభివృద్ధి మంత్రి సురేష్‌తో సాధ్యం

● మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి


సింగరాయకొండ: వెంకటేశ్వరకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఓటు వేసి గెలిపించాలని మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి ఓటర్లను అభ్యర్థించారు. సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ వెంకటేశ్వర కాలనీ, పానుగోటివారిపాలెంలో గురువారం సాయంత్రం ఇంటింటి ప్రచారంలో ప్రిస్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి సురేష్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, రెండుసార్లు మంత్రి అయ్యారన్నారు. కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల కాలంలో నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మెప్పు పొందారన్నారు. కొత్త బోర్లు వేయించడం, పాత బోర్లు బాగు చేయించడం, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు, విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేసిలో ఓల్టేజి సమస్య పరిష్కరించారని వివరించారు. నాలుగు నెలల కాలంలో ఇంత అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరిస్తే ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తారని.. సింగరాయకొండను మున్సిపాలిటీగా మారుస్తారని భరోసా ఇచ్చారు. అంతేకాక కొండపి అభివృద్ధికి ప్రత్యేక మానిఫెస్టో తయారు చేశామని ఆ ప్రకారం నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూ తమ మానిఫెస్టోను ఓటర్లకు అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు దార్ల విజయలక్ష్మి, అంబటి ప్రసాద్, కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, వార్డు మెంబర్లు మణి, షేక్ సుభాని, గ్రామ కమిటీ అధ్యక్షుడు మిరియం సుధాకర్, మిరియం వెంకటేశ్వర్లు, చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, దాసు శ్రీను, చొప్పర భాస్కర్, చొప్పర కిరణ్, మాలె ప్రకాష్‌రెడ్డి, మాలె జయరామిరెడ్డి, మోటుపల్లి యానాది, రాయి రమేష్, రాయిపేర్రాజు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, పోలుబోయిన వెంకటేశ్వర్లు, పోలక వెంకటేశ్వరరెడ్డి, పాలేటి వాసు, చొప్పర జాలయ్య, సన్నెబోయిన శ్రీను, పసుపులేటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సామాజిక సేవ జగనన్నకే సాధ్యం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండపి (మర్రిపూడి): దళిత సంఘ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు రూపొందించిన సామాజిక న్యాయం జగన్ అన్నకే సాధ్యం అనే కరపత్రాన్ని గురువారం కొండపిలోని అంబేడ్కర్ నగర్‌లో మాదిగ చైతన్య రాష్ట్ర కన్వీనర్ లక్కెపోగు వెంకటరావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తే, చంద్రబాబు 2020 విజన్ పేరుతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి కోట్లాది రూపాయలు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి జన్మభూమి కమిటీ బినామీలకు కట్టిపెట్టిన ఘనుడు చంద్రబాబు అని అన్నారు. నేడు రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు తీసేయాలని మోదీ ప్రయత్నిస్తుండగా పవన్, చంద్రబాబు ఆయనకు వత్తాసు పలుకుతున్నారన్నారు. అందుకే ఎన్డీఏ, ఇండియా కూటములను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీకే బీసీల మద్దతు


సింగరాయకొండలో బీసీల సంఘాల నాయకులు

సింగరాయకొండ (మర్రిపూడి): వైఎస్సార్ సీపీకే బీసీల మద్దతు అని బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు గురువారం చిన్నకనుమళ్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు అండగా నిలిచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవులతో పాటు నామినేటెడ్ పోస్టులు సుమారు 75 మందికి ఇచ్చారని శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ తన్నీరు ధర్మరాజు తెలిపారు. చంద్రబాబు తన పాలనలో 14 సంవత్సరాలు బీసీలను మోసం చేశారన్నారు. మాజీ నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ నాదెండ్ల సూర్యప్రకాశరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయీ బ్రాహ్మణులను వీధిరౌడీల మాదిరిగా చూశారని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రద్దుకు కుట్ర పన్నాడని ఆరోపించారు. జగనన్న 66 దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణులకు పాలకమండలి సభ్యులను గౌరవించారని కొనియాడారు. ఏపీ దూదేకుల సంఘం ఉపాధ్యక్షుడు షేక్ సలీంబాషా, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్‌ఎంపీ డాక్టర్ల గౌరవ అధ్యక్షుడు ద్రోణాదుల సింగయ్య, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి పాల్గొన్నారు.

దద్దాల సర్వమత ప్రార్థనలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేశారు. తొలుత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, సాయిబాబా గుడి, బొడ్డు చావిడి వద్ద వినాయక స్వామి, రాముల వారి దేవస్థానంలో పూజలు చేశారు. అనంతరం ఒంగోలు బస్టాండ్‌లోని పెద దర్గా(పాశ్చాహుస్సేని దర్గాలో) విశిష్ట ప్రార్థనలు చేసి, దుర్గం బాప్టిస్ చర్చిలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ర్యాలీలో నాజ్ సెంటర్‌లో ఆర్యవైశ్యులు, ఒంగోలు బస్టాండల్‌లో ముస్లిం సోదరులు, స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్ రూరల్ నాయకులు ప్రొక్‌లెన్ సహాయంతో గజమాల వేసి సన్మానించారు. ర్యాలీలో ప్రత్యేక కళాకారులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

నేడు గురుకులాల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్

సింగరాయకొండ(మర్రిపూడి): జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో అమ్మాయిలకు 5వ తరగతిలో మిగిలిన సీట్లకు ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సింగరాయకొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి మెరిట్ లిస్టులో సీటు రానివారు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని కోరారు.

పొగాకు గరిష్ట ధర రూ. 287

కొండపి(మర్రిపూడి): కొండపి వేలం కేంద్రంలో గురువారం పొగాకు గరిష్ట ధర రూ. 287 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని గోగినేనివారిపాలెం, అక్కచెరువుపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన రైతులు 856 బేళ్ళు వేలానికి తీసుకొని రాగా 776 బేళ్ళు కొనుగోలయ్యాయి. 80 బేళ్ళకు వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 287, కనిష్ట ధర రూ. 218, సరాసరి ధర రూ. 250.74 పలికింది. ఈ వేలంలో 15 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్ ఇప్పటి వరకు నిర్వహించిన వేలంలో గురువారం అత్యధిక దర దక్కిందన్నారు.


ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్


ర్యాలీ అగ్రభాగాన దద్దాల, జంకె, తూమాటి, కదిరి బాబురావు, వైఎం ప్రసాద్‌రెడ్డి

జనసంద్రమైన కనిగిరి


నామినేషన్ ర్యాలీకి హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం


ర్యాలీలో ప్రజలకు ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న దద్దాల నారాయణ

- దద్దాల నామినేషన్‌కు భారీగా కదలివచ్చిన పార్టీ శ్రేణులు
- మండుటెండను లెక్కచేయకుండా..
- కిక్కిరిసిన కనిగిరి వీధులు

కనిగిరి రూరల్: కనిగిరి జనసంద్రమైంది. వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. వేలాది మంది పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల కేరింతల మధ్య కుటుంబసభ్యులతో కలిసి నామినేషన్ ర్యాలీ కోలాహలంగా సాగింది. భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు తరలిరావడంతో కనిగిరి వీధులన్నీ కిక్కిరిపోయాయి. పార్టీ కార్యాలయం నుంచి సుగుణావతమ్మ సెంటర్, నాజ్ సెంటర్, బొడ్డు చావిడి సెంటర్, ఒంగోలు బస్టాండ్, ఓవీ రోడ్డు మీదుగా చర్చి సెంటర్ సెంటర్, ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ప్రదర్శన సాగింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా వేలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చిన అభిమానుల నినాదాలతో కనిగిరి మార్మోగిపోయింది. పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌తో పాటు జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, డాక్టర్ పెరుగు మురళీ, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, మాదాల సుబ్బారావు, శ్రీహరి రెడ్డి, కటికల వెంకట రత్నం, సిద్దారెడ్డి, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను ప్రశాంతి, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దాసరి పద్మ, దేవకి సత్యవతి, పీ దీప, ఎస్‌కే ఖాశింసా, దేవకి రాజీవ్, దేవరాజ్, పోతిరెడ్డి రాజా, జాస్మిన్, పులి శ్రీను, శ్రీరాం సతీష్, నక్కా రామకృష్ణా, పెన్నా ఏడుకొండలు, ఎస్‌కే ఖాజా, అబ్రహం లింకన్, దాసరి మురళి, పార్టీ పట్టణ, మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ రసూల్, మాలీ యాదవ్, మాజీ ఎంపీటీసీ జిలాని, ఫయాజ్, మీరావలి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్‌లను దాఖలు చేశారు. పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఆయన సతీమణి దద్దాల మంజు భార్గవి చేరొక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వీరి వెంట పార్టీ నాయకులున్నారు.


ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దప్పుల నృత్యాలు

సీఎం జగనన్నకు శుభాకాంక్షలు


ఎం. నిడమానూరులో కేక్ కట్ చేస్తున్న వల్లరెడ్డి రమణారెడ్డి, నాయకులు

టంగుటూరు: రాష్ట్రంలో జగనన్న సీఎంగా, డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎమ్మెల్యేగా కావడం తథ్యమని వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు వల్లం రెడ్డి రమణారెడ్డి అన్నారు. పులివెందుల వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా జగనన్న శుక్రవారం నామినేషన్ వేసిన సందర్భంగా ఎం. నిడమానూరులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు వల్లం రెడ్డి రమణారెడ్డి సుమారు 300 మంది కార్యకర్తలతో కేక్ కట్ చేసి పంచి పెట్టి, అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. యూత్ విభాగం అధ్యక్షుడు దేవరపల్లి రాఘవరెడ్డి, వల్లంరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సురేష్


టంగుటూరు: పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

కొండపి (మర్రిపూడి): మండలంలోని కొండపి పంచాయతీ పరిధిలోని కొండపి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. సింగరాయకొండలోని స్థానిక మంత్రి కార్యాలయంలో కొండపి మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, యామవరపు వసంత్ ఆధ్వర్యంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గోనే హరిబాబు, గోనె యశ్వంత్ ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటరాజు, ఎ.హరినారాయణ, చిన్నబ్బాయి, సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 25 కుటుంబాలు

పామూరు: మండలంలోని నర్రమారెళ్ల ఎస్సీ కాలనీకి చెందిన 22 కుటుంబాలు బుధవారం రాత్రి గ్రామానికి చెందిన గుంటుపల్లి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వడ్డేపల్లి నగేష్, గంధం దానియేలు, ఆర్.దానియేలు, వడ్డేపల్లి అశోక్, శాంసన్, సాల్మన్‌రాజు, పేరయ్య, బాల గురవయ్య, లక్ష్మమ్మ, ఆదిలక్ష్మి, మాల్యాద్రి, ఆదెయ్య, కొండమ్మ, రావూరి మల్లి, ప్రసాద్, ముసలయ్య, నాగయ్య, పత్తిపాటి శ్రీను, రాములమ్మ, వెంకటమ్మ, జాన్, గంధం కొండయ్య, ఏసోబులు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ యేసురత్నం, మాజీ వైస్ ఎంపీపీ వువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గుంటుపల్లె చెంచురామయ్య, పావులూరి ఆదినారాయణ, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, చిట్టిపల్లి మాలకొండయ్య, జి.వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలో చేరిన నర్రమారెళ్ల ఎస్సీ కాలనీ వాసులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

టంగుటూరు: అనంతవరం పంచాయతీ పరిధిలోని తేటుపురం గ్రామానికి చెందిన మర్రి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. మున్నం యలందా రెడ్డి, మున్నం రామకృష్ణా రెడ్డితో పాటు వారికి చెందిన 25 మంది పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మూలగాని తిరుపతిరెడ్డి, మర్రి పాండురంగా రెడ్డి, నత్తల రాజేష్‌రెడ్డి, కొమట్ల శ్రీనివాసరెడ్డి, రాజు నాగిరెడ్డి, దుర్గారెడ్డి, రాజు నాగరాజు, అత్తల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా సిబ్బంది ఆందోళన

టంగుటూరు: రోడ్లపై ప్రమాదకరంగా, కాలుష్యంలో ఉద్యోగాలు చేస్తున్నా టోల్ ప్లాజా యాజమాన్యం వేధింపులకు గురిచేస్తోందని, యాజమాన్య సొంత జిల్లా వాసులకు ఉద్యోగాల్లో చేర్పించేందుకు కుట్రలు పన్నుతున్నారని టంగుటూరు, బొల్లాపల్లి టోల్‌ప్లాజా సిబ్బంది గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలంటూ రెండు టోల్‌ప్లాజాల్లో పని చేసే సిబ్బంది సీఐటీయూ నాయకుల సహకారంతో టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద సమ్మె చేశారు. ఏప్రిల్ నుంచి విధులకు రావద్దని యాజమాన్యం ఇటీవల చెప్పిందని.. ఎలక్ట్రీషియన్లు, సీటీలను తొలగించేందుకు సిద్ధమవ్వగా.. యాజమన్యంతో మాట్లాడేందుకు ప్రయత్నించామని, అయితే కార్యాలయం లోనికి రానివ్వ లేదన్నారు. తమపై పీడీ శివకుమార్, హెచ్‌ఆర్ గణేష్ తీవ్ర స్థాయిలో దుర్భాషలాడారన్నారు. ఇంక్రిమెంట్లు సక్రిగ్గా ఇవ్వడం లేదని, 8 గంటల డ్యూటీని అదనంగా చేయిస్తున్నారరన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ.280

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో చిరుకూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1078 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 985 కొనుగోలు జరగగా, 93 తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 280 కాగా, కనిష్ట ధర రూ. 218 పలకగా, సరాసరి రూ. 247. 70 ధర పలికింది.